


## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన
- ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

2

వాస్తవాలు పలుకు DD9 వార్త
TE TL/26/A2635
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:94 | 16-08-2026 ఆదివారం | పేజీలు: 08 | వెల 3/-

## నిషేధిత జాబితా పేరుతో భూ దోపిడీ

- బండి సంజయ్ తీవ్ర విమర్శలు!
- 22ఏ నిషేధిత జాబితాపై ఆగ్రహం
- నిషేధిత జాబితాలో 95 లక్షల ఎకరాలు
- వేలం స్థలాలు 22ఏలో పెట్టడంపై అసహనం
- జెన్ జీకి మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్
- రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్లు అప్పు చేశాన్న బండి
- కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ



**హైదరాబాద్, :**

తెలంగాణ రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహా దోపిడీకి తెరలేపిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాదు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మొత్తం 2 కోట్ల 77 లక్షల ఎకరాల భూమి ఉంటే, అందులో ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా పెడతారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఏనుగ లను మింగేటోడు ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో పీనుగల ను మింగేటోడు వచ్చాడని మిగతా 2లో..

# త్వరలోనే వివిధ శాఖల్లో మరిన్ని జాబ్ నోటిఫికేషన్లు

- ఇందిరమ్మ రాజ్యంలో కరువు ఏర్పడాలని హరీశ్ రావు క్షుద్రపూజలు!
- ఆలయాల్లో పూజలను సోషల్ మీడియాలో పెట్టే హరీశ్ ఇవి ఎందుకు దాచారు
- కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి వేస్తూ గతంలో వరి వేస్తే ఉరి అని మోసం చేశారు
- రాష్ట్రంలో 3.48 కోట్ల కుటుంబాలకు సన్న బియ్యంతో సామాజిక భద్రత
- ఏకకాలంలో రూ. 21 వేల కోట్ల రుణమాఫీతో అప్పులు లేని రైతులను అందించాం
- గత బీఆర్ఎస్ పాలనపై అసెంబ్లీ వేదికగా కేసీఆర్ చర్చకు రావాలి త్వరలోనే వివిధ శాఖల్లో మరిన్ని జాబ్ నోటిఫికేషన్లు
- ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. విద్యార్థులు మోసపోవద్దు
- కేసీఆర్ పదేళ్లలో రూ. 8.11 లక్షల కోట్ల అప్పులు చేశారు



**సంగారెడ్డి, :**

ఇందిరమ్మ రాజ్యంలో కరువు కాటకాలు ఏర్పడాలని, వర్షాలు కురవొద్దని, తమ ప్ర భుత్వం కూలిపోవాలని కోరుకుంటూ మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతలు పక్క రాష్ట్రాల్లో క్షుద్రపూజలు, చేతబడులు చేయిస్తు న్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా ఆరోపించారు. సాధారణంగా ఆలయాల్లో పూజలు చేస్తే సోషల్ మీడియాలో హల్‌చల్ చేసే హరీష్‌రావు ఈ క్షుద్రపూజల గురించి ఎందుకు రహస్యంగా ఉంచారని ప్రశ్నించా రు. మరోవైపు మిగతా 2లో..

## మహనీయుల త్యాగాలు మరువొద్దు

- ఉమ్మడి వరంగల్‌లో ఘనంగా వేడుకలు
- ములుగులో జెండావిష్కరించిన మంత్రి
- హన్మకొండ పాల్గొన్న మంత్రి పొంగులేటి
- రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు
- రేపు మేడారంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ
- ప్రజలకు చేయూత పింఛన్ల పంపిణీకి శ్రీకారం



**హైదరాబాద్, :**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ములుగు, హన్మకొండ జిల్లా కేంద్రాల్లో శనివారం నాడు కన్నుల పండువగా సాగాయి. ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడి మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీక రించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహానుభావుల మిగతా 2లో..

## స్వేచ్ఛను కాపాడుకోవాలి

- ప్రజలకు రాహుల్ గాంధీ సందేశం
- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- అహింసా మార్గంలో పయనించాలి
- రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి
- రాహుల్ గాంధీ కీలక సూచనలు
- ఏఐసిసి కార్యాలయంలో జెండావిష్కరణ
- మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



**హైదరాబాద్, :**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ ప్రజలందరికీ తన ప్రత్యేక శుభా కాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్ల లభించిన స్వేచ్ఛ అనేది కేవలం మనకు అందిన కానుక మాత్రమే కాదని, దానిని ఎల్లప్పుడూ భద్రంగా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు యువత మరియు ప్రజలందరూ ఐక్యంగా నిలబడా ల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చూపించిన సత్యం, అహింస మార్గాల్లో పయనిస్తూ మిగతా 2లో..



## సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- రూ. 4,060.57 కోట్ల స్థూల ఆదాయం
- 'కవచ్' వ్యవస్థతో దక్షిణ మధ్య రైల్వే అద్భుతమైన ప్రగతి సాధించింది
- ఆసిఫాబాద్ - సిర్‌పూర్ కాగజ్‌నగర్ ట్రిప్లింగ్ పూర్తి
- దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**హైదరాబాద్, ఆగస్టు 15 :**

దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో 80వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగావు. ఈ వేడుకల్లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జాతీయ జెండాను ఎగు రవేసి, ఆర్.పి.ఎఫ్ బృందంచే జాతీయ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కా ర్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్, ఇన్‌స్పె క్టర్ జనరల్ కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూ రిటీ కమిషనర్ శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్, సీనియర్ రైల్వే అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకు ని రైల్వే విద్యా సంస్థల విద్యార్థుల సాంస్కృ తిక కార్యక్రమాలు, ఆర్‌పీఎఫ్ కమాండో షో మరియు డాగ్ షో ఎంతగానో మిగతా 2లో..

## ఇండోనేసియాలో భారీ భూకంపం

- ఫ్లోరెస్ ద్వీపంలో 7.7 తీవ్రతతో ప్రకంపనలు
- భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులో కేంద్రం
- ప్రకంపనల ధాటికి ఇద్దరు వ్యక్తులు మృతి
- తీర ప్రాంతాలకు అత్యవసర సునామీ హెచ్చరికలు
- 6.1 తీవ్రతతో సంభవించిన వరుస ప్రకంపనలు
- భయంతో ఇళ్లను వదిలి కొండ ప్రాంతాలకు పరుగు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు



**హైదరాబాద్, :**

ఇండోనేసియా దేశంలో శనివారం తెల్లవారుజా మున భారీ భూకంపం సంభవించి తీవ్ర దిగ్భ్రాం తికి గురిచేసింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 5:58 గంటల సమయంలో ఫ్లోరెస్ ప్రాంతంలో ఈ భూకంప ప్రకంపనలు వచ్చా యని అమెరికా జియోలాజికల్ సర్వే ధ్రువీకరిం చింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత ఏకంగా 7.7గా నమోదైంది. అత్యంత భారీ తీవ్రతతో భూమి కం పించడంతో నిద్రలో ఉన్న ప్రజలు తీవ్ర భయాందో ళనతో ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు. ఈ విపత్తులో భూకంప కేంద్రం భూమి ఉపరిత లం నుంచి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. లోతు తక్కు వగా ఉండటం వల్ల ఉపరితలంపై ప్రకంపనల తీవ్రత చాలా ఎక్కువగా కనిపించింది. ఈ దుర్ఘ టనలో ప్రాథమిక సమాచారం ప్రకారం ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. తూర్పు నుసా తెంగారా ప్రావిన్స్‌లోని ఎండే నగరానికి ఉత్తరవాయువ్య దిశలో సుమారు 68 కిలోమీటర్ల దూరంలో సముద్ర ప్రాంతంలో ఈ భూకంప కేంద్రం కేంద్రీకృతమైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. భూకంప తీవ్రత భారీగా ఉండటంతో ఇండోనేసియా ప్రభుత్వం తక్షణమే అప్రమత్తమై పలు తీర ప్రాంతాలకు సునామీ హె చ్చరికలు జారీ చేసింది. మిగతా 2వ పేజీలో..



# సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి**

ఆకట్టుకున్నాయి.

**దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులకు నివాళి**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ చారిత్రాత్మక సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన సమరయోధుల ధైర్యసాహసాలను, త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. దేశ పురోగతి, అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ తమ నిబద్ధతను పునరుద్ఘాటించుకోవాలని పిలుపునిచ్చారు.

**రైల్వే జోన్ విజయాలు, ప్రగతి వివరాలు..**

ఈ ఏడాది జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే కార్యకలాపాలు ప్రారంభమైన నేపథ్యంలో, దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లతో 3,605 రూట్ కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని జీఎం తెలిపారు. ఈ మార్పుల మధ్య కూడా జోన్ తన కార్యకలాపాల సామర్థ్యాన్ని చాటుకుంటూ ప్రశంసనీయమైన పనితీరును కనబరుస్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు మొదటి నాలుగు నెలల్లో జోన్ రూ. 4,060.57 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసిందని, ఇందులో సరుకు రవాణా ఆదాయం రూ. 2,640.80 కోట్లు, ప్రయాణీకుల ఆదాయం రూ. 1,236.88 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ కాలంలో 30.593 మిలియన్ టన్నుల వస్తువులను రవాణా చేసినట్లు పేర్కొన్నారు.

**భద్రతకు పెద్దపీట - మౌలిక వసతుల అభివృద్ధి..**

అన్ని కార్యకలాపాల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలు పాటించేందుకు జోన్ నిరంతరం కట్టుబడి ఉందని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 135.22 కిలోమీటర్ల మేర ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టడంతో పాటు, 20 రోడ్డు అండర్ బ్రిడ్జిలను నిర్మించామని తెలిపారు. కవచ్ మరియు డిజిటల్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థల అభివృద్ధిలో మార్గదర్శక కృషి చేసినందుకుగాను దక్షిణ ఉత్తమ జోనల్ రైల్వే జాతీయ ఎస్ అండ్ టీ అవార్డును గెలుచుకుందని చెప్పారు. ఆసిఫాబాద్ సిర్‌పూర్ కాగజ్‌నగర్ సెక్షన్ మధ్య ట్రిప్లింగ్ పూర్తి కావడంతో, ముఖ్యమైన కాజీపేట బల్హార్షా ట్రిప్లింగ్ ప్రాజెక్ట్ పూర్తయిందని తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ ఏడాది 4 జతల కొత్త రైళ్లను, 31 జతల ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ సర్వీసులుగా క్రమబద్ధీకరించామని, 75 ప్రత్యేక రైళ్లతో పాటు 652 అదనపు కోచ్‌లు జత చేశామని వివరించారు. పర్యావరణ సుస్థిరతలో భాగంగా సౌర విద్యుత్ సామర్థ్యాన్ని 13.34 మెగావాట్లకు విస్తరించామని, మిషన్ జీరో స్క్రాప్ కింద జోన్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన పేర్కొన్నారు.



# ఇండోనేసియాలో భారీ భూకంపం



**మొదటిపేజీ తరువాయి**

సముద్ర తీరాలు, బీచ్‌లు, నదీ పరివాహక ప్రాంతాలకు ఎవరూ వెళ్లవద్దని, ప్రమాద సంకేతాలను గమనించి వెంటనే ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అత్యవసర హెచ్చరికలు పంపారు. ప్రధాన భూకంపం సంభవించిన కొద్ది సమయానికే ఆ ప్రాంతంలో వరుసగా పలు ఉపప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటిలో ఒక ప్రకంపన రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రతతో నమోదు కావడం ప్రజలను మరింత భయాందోళనకు గురి చేసింది. ఒకదాని వెనుక ఒకటిగా భూమి కంపించడంతో ఫ్లోరెస్ ద్వీపవాసులు తీవ్ర భయకంపితులయ్యారు. సునామీ భయంతో వందలాది కుటుంబాలు తమ ఇళ్లను వదిలేసి రాత్రికే రాత్రి ఎత్తైన కొండ ప్రాంతాలకు కాలి నడకన తరలివెళ్లాయి. భూకంప ధాటికి పలు ప్రాంతాల్లో భవనాలు, మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సిక్కా ప్రాంతానికి చెందిన స్థానిక నివాసి యోహన్నా ఎంబు మాట్లాడుతూ, భూకంపం కారణంగా అనేక నిర్మాణాలు పగుళ్లు బారిన పడ్డాయని, మౌమెరేలోని పెల్నీ పోర్ట్ టెర్మినల్ వద్ద ఉన్న ప్యాసింజర్ వెయిటింగ్ రూమ్ ఒక్కసారిగా కూలిపోవడాన్ని తాను చూశానని చెప్పారు. అలాగే స్థానిక ఆసుపత్రి ఉద్యోగి లూకాస్ లోటార్ మాట్లాడుతూ, భూకంపం రాగానే రోగులు, ఆసుపత్రి సిబ్బంది అందరూ ప్రాణాలు కాపాడుకోవడానికి వీధుల్లోకి పరుగులు తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. సునామీ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఇండోనేసియా వాతావరణ, శీతోష్ణస్థితి, భూభౌతిక శాస్త్ర సంస్థ తీరప్రాంత ప్రజలకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. సునామీ హెచ్చరికలను అధికారికంగా ఉపసంహరించేంత వరకు తీరప్రాంతాల వైపు ఎవరూ వెళ్లకూడదని విజ్ఞప్తి చేసింది. సముద్రంలో అలల తీవ్రతను, మట్టాల్లో వచ్చే మార్పులను అత్యాధునిక అలల కొలమాన పరికరాల ద్వారా అధికారులు క్షణక్షణమూ పర్యవేక్షిస్తున్నారు.భౌగోళికంగా ఇండోనేసియా దేశం 17 వేలకు పైగా ద్వీపాలతో కూడుకుని పసిఫిక్ మహాసముద్రంలోని అత్యంత ప్రమాదకరమైన "రింగ్ ఆఫ్ ఫైర్" ప్రాంతంలో విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో అగ్నిపర్వతాలు, భూగర్భ ఫాల్ట్ లైన్లు ఎక్కువగా ఉండటం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవిస్తూ ఉంటాయి.

# త్వరలోనే వివిధ శాఖల్లో మరిన్ని జాబ్ నోటిఫికేషన్లు

**మొదటిపేజీ తరువాయి**

ఆయన బావమరిదే చేతబడి చేశాడని తనకు తెలిసిన వాళ్లతో చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల మందికి లబ్ధి చేకూర్చే నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు.

**సన్న బియ్యం సరఫరా.. రైతులకు బోనస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో రేషన్ కార్డులను అరకొరగా, ఇష్టారాజ్యంగా ఇచ్చిందని సీఎం రేవంత్ విమర్శించారు. మెదక్ గడ్డ నుండి ఎంపీగా పోటీ చేసి ప్రధాని అయిన ఇందిరాగాంధీ ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేశారని, ఆమె పాలనను ఆదర్శంగా తీసుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని చెప్పి, తన ఫాంహౌస్‌లో వందల ఎకరాల్లో వరి పండించారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం 3.48 కోట్ల కుటుంబాలకు 2.16 లక్షల క్వింటాళ్ల సన్నబియ్యం రేషన్ ద్వారా అందిస్తోందని, సన్న బియ్యం పండించే రైతులకు రూ.500 బోనస్ ప్రకటించి 32 నెలల్లోనే వడ్లకు రూ. 90 వేల కోట్ల నగదును బదిలీ చేశామని స్పష్టం చేశారు.

**రూ. 21 వేల కోట్ల రుణమాఫీ.. కేసీఆర్‌కు సవాల్**

తమ ప్రభుత్వం రైతుబంధు బంద్ చేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, గతంలో ఇచ్చిన దానికంటే రూ. 2 వేలు అదనంగా కలిపి రెండు విడతలుగా ఎకరానికి రూ. 12 వేలు చెల్లించామని సీఎం తెలిపారు. ఏకకాలంలో 2 లక్షల వరకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, తెలంగాణలో అప్పులు లేని రైతులు ఉన్నారని కేంద్ర ప్రభుత్వమే నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులపై, ఇందిరమ్మ రాజ్యంలో చేపడుతున్న అభివృద్ధిపై అసెంబ్లీ వేదికగా దమ్ముంటే చర్చకు రావాలని కేసీఆర్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, 2034 వరకు ప్రజల ఆశీర్వాదం తమకే ఉండాలని కోరారు.

**త్వరలోనే మరిన్ని జాబ్ నోటిఫికేషన్లు**

నిరుద్యోగ యువతకు సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి నెక్స్ట్ జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేవలం విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి ప్రాణాలతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

**అప్పుల ఊబి నుంచి వికాసం వైపు తెలంగాణ**

గత కేసీఆర్ పాలనలో పదేళ్లలో రూ. 8.11 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ అప్పులకు నెలకు రూ. 75 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రాని ఆర్థిక ఊబి నుంచి బయటకు తెస్తున్నామని తెలిపారు.

**ఆసరా పింఛన్‌దారులకు భరోసా**

అర్హులైన ఆసరా పింఛన్‌దారులకు సంబంధించి లెక్కగట్టి మరీ లబ్ధి చేకూరుస్తామని, పింఛన్ల పెంపుపై త్వరలోనే స్పష్టమైన ప్రకటన చేస్తామని సీఎం భరోసా ఇచ్చారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అని ఆహా నా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు లాగా ఊరించి, సొంత కుటుంబానికి ఫాంహౌస్‌లు, పదేకరాల గడులు కట్టుకున్నారని ఎద్దేవా చేశారు.

# నిషేధిత జాబితా పేరుతో భూ దోపిడీ

**మొదటిపేజీ తరువాయి**

ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ప్రభుత్వమే స్వయంగా అమ్మిన భూములు, హెచ్ఎండీఏ ద్వారా వేలం వేసిన స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములతో పాటు సామాన్య ప్రజలు తమ కష్టార్జితంతో కొనుక్కున్న భూములను కూడా 22ఏ జాబితాలో పెట్టడం ఏంటని బండి సంజయ్ మండిపడ్డారు. తమ భూములను ఈ నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటూ సామాన్యులు ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా వారి సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. బాధితుల వేదనను ప్రభుత్వం తక్షణమే గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులను అడ్వాన్స్ గా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. గత విద్యార్థుల పాత బకాయిలనే సరిగ్గా చెల్లించని ప్రభుత్వం, వచ్చే ఏడాది నుండి అడ్వాన్స్ ఇస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడంపై న్యాయస్థానాలు తీవ్రంగా మందలించినా తీరు మార్చుకోని కాంగ్రెస్ సర్కార్, ఇప్పుడు ఆచరణ సాధ్యం కాని మాటలు చెబుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బకాయిలన్నీ విడుదల చేయాలని అన్నారు. కాంగ్రెస్ అభయహస్తం కాస్త తెలంగాణ ప్రజల పాలిట భస్మాసుర హస్తంగా మారిందని ధ్వజమెత్తారు.

చట్టసభల్లో 21 ఏళ్ల యువతకు అవకాశాలు కల్పిస్తామంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనల వెనుక రాజకీయ కోణం ఉందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి యువతపై నిజంగా ప్రేమ ఉంటే, తక్షణమే జెన్ జీ (Gen Z) యువతకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించి తమ ఉదారతను చాటుకోవాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలను ఎండగట్టాలని, వారి వెనుక ఉన్న అంతరార్థాన్ని గ్రహించి నిలదీయాలని యువతకు పిలుపునిచ్చారు. అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో ఒక్కసారి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో రూ. 6 లక్షల కోట్ల అప్పులు చేస్తే, రేవంత్ రెడ్డి కేవలం రెండున్నరేళ్ల వ్యవధిలోనే రూ. 3 లక్షల కోట్ల అప్పులు తెచ్చారని గణాంకాలతో వివరించారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్ అలవాటుగా చేసుకుంటే, కాంగ్రెస్ పార్టీ కూడా 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి అదే మోసాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఒకే కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే, కాంగ్రెస్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఢిల్లీ పెద్దలకు కూడా దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం ఇస్తున్న హామీల తీరుపై బండి సంజయ్ తీవ్ర ప్రశ్నలు సంధించారు. తెలంగాణ జనాభా సుమారు 3.5 కోట్లు ఉంటే, అందులో 3 కోట్ల 43 లక్షల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది ఆదాయపు పన్ను (ఇన్ కమ్ టాక్స్) చెల్లిస్తున్నారని, మరి వారికి కూడా ఉచిత బియ్యం ఇస్తున్నారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని, హామీలిచ్చే సమయంలో ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవనే విషయం అనుభవజ్ఞులైన కాంగ్రెస్ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ఐదు దశాబ్దాలకు పైగా పాలించిన అనుభవం ఉందని చెప్పుకునే కాంగ్రెస్ నేతలు, అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను వంచించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణ పురోగతికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత 12 ఏళ్ల కాలంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కేంద్రం రూ. 13 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు స్పష్టం చేశారు. కేవలం జాతీయ రహదారులు, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసమే రూ. 1.74 లక్షల కోట్లు కేటాయించామని తెలిపారు.

అంతేకాకుండా తెలంగాణ గుండా వెళ్లే బుల్లెట్ ట్రైన్ కారిడార్ నిర్మాణానికి మరో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ (కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీ పాలన) ఏర్పడితేనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని బండి సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే అసత్య ప్రచారాలను తిప్పికొట్టి, నిజమైన అభివృద్ధికి పౌరులంతా సహకరించాలని కోరారు.

# స్వేచ్ఛను కాపాడుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

రాజ్యాంగ విలువలను నిలబెట్టుకోవాలని రాహుల్ గాంధీ తన సందేశంలో కోరారు. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాన్ని తమ గుండెల్లో నిలుపుకోవాలని, ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవడమే అత్యంత ప్రధానమని చెప్పారు. మన పూర్వీకులు అందించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అంతే భద్రంగా రాబోయే భవిష్యత్ తరాలకు అందించాల్సిన చారిత్రక బాధ్యత నేటి తరం భుజస్కంధాలపై ఉందన్నారు.

అటు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ దేశంలో జరిగిన ప్రతి మంచి పనికి, అభివృద్ధికి తన ప్రభుత్వమే కారణమనేలా క్రెడిట్ తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశ పురోగతిలో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వహించిన కీలక పాత్రను ఎవరూ విస్మరించలేరని ఖర్గే స్పష్టం చేశారు.దేశ ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుందని ఖర్గే గుర్తుచేశారు. పేదలకు ఆసరాగా నిలిచే ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఏ), సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం మరియు ఆహార భద్రతా చట్టం వంటి విప్లవాత్మకమైన చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వాలే దేశంలోకి తీసుకువచ్చాయని చెప్పారు. ఈ హక్కుల ఆధారిత విధానాల రూపకల్పన వెనుక కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కృషి ఎంతో ఉందన్నారు. ఎవరు ఏ చట్టం తెచ్చారో చరిత్రలోనే స్పష్టంగా నమోదై ఉందని, కాబట్టి క్రెడిట్ ఎవరికి దక్కాలో ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు.

అంతకుముందు దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఖర్గే విడుదల చేసిన సందేశంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరవీరుల ధైర్యం, త్యాగ నిరతి మనందరికీ నిరంతరం స్ఫూర్తినిస్తాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి సుదీర్ఘ కాలం పూర్తయినప్పటికీ, దేశం సాధించాల్సిన లక్ష్యాలు మరియు ఆకాంక్షలు ఇంకా చాలా ఉన్నాయని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే స్వాతంత్ర్యం కాదని, రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మరియు నిర్భయంగా మాట్లాడే హక్కును అనుభవించడమే నిజమైన స్వాతంత్ర్యానికి ప్రతీక అని వెల్లడించారు.గత పదేళ్ల పాలనలో దేశ రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్య సంస్థల స్వయంప్రతిపత్తికి మరియు సమాజంలోని సౌభ్రాతృత్వానికి తీవ్రమైన ముప్పు వాటిల్లిందని ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లభించినప్పుడే వారి ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. అలాగే దేశానికి అన్నం పెట్టే రైతు సోదరుల శ్రమకు సరైన మద్దతు ధర మరియు గౌరవం దక్కాలని, మహిళలకు అన్ని రంగాల్లో సమాన సాధికారతతో పాటు దేశ నిర్ణయాధికారంలో భాగస్వామ్యం లభించాలని డిమాండ్ చేశారు.

దేశంలో వెనుకబడిన వర్గాల హక్కుల గురించి ఖర్గే ప్రత్యేకంగా ప్రస్తావించారు. దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), మైనారిటీలు మరియు ఆర్థికంగా బలహీనవర్గాలకు రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక న్యాయం మరియు సమానత్వం పూర్తిగా అమలు కావాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తి ఆధారంగా ప్రతి పౌరుడి హక్కులకు భద్రత కల్పించినప్పుడే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు.మొత్తానికి 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు అమరవీరులకు నివాళులర్పిస్తూనే, దేశంలో రాజ్యాంగ రక్షణ మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పౌరులందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకు మరియు సామాజిక న్యాయం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఈ వేదికగా వారు స్పష్టం చేశారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

- **అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన**
- **ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ**
- **స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు**

**హైదరాబాద్, :**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకే కాకుండా, అది ఒక కుటుంబానికి ప్రభుత్వం కల్పించే గౌరవం, గుర్తింపు అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో లేని ఎన్నో సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి 3,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి, త్వరలోనే వారికి కూడా కార్డులు జారీ చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# మహనీయుల త్యాగాలు మరువొద్దు

**మొదటిపేజీ తరువాయి**

ప్రాణ త్యాగాల పునాదులపైనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ ఎల్లవేళలా స్మరించుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి మరియు నూతన సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటనకు రానున్నట్లు తెలిపారు. మేడారంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆహార భద్రతను పటిష్టం చేయడానికి రూపొందించిన క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డులు, చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ములుగు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ గ్యారంటీ పథకాల ప్రగతిని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి రూ. 147.61 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. గృహ అవసరాల కోసం రూ. 500లకే 3,17,469 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 46,357 అర్హత కలిగిన గృహాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచేందుకు జిల్లాకు 35 నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్లు మంజూరు కాగా, రూ. 41.88 కోట్లతో 12 సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. గుడిసెలు లేని తెలంగాణను ఆవిష్కరించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టి ములుగు నియోజకవర్గంలో 5,194 ఇండ్లను నిర్మించడంతో పాటు 1,636 గృహప్రవేశాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. వైద్యం, విద్య మరియు గ్రామీణాభివృద్ధి రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ములుగు, ఏటూరు నాగారం ప్రధాన ఆస్పత్రుల్లో కోట్లాది రూపాయలతో ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 9.07 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని, నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 22.26 కోట్ల నిధులను జమ చేశామని చెప్పారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను విస్తరిస్తున్నామని తెలిపారు. ఐటీడీఏ ద్వారా ఏటూరునాగారం పరిధిలోని గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పర్యాటక రంగాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. మరోవైపు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా నిర్వహించిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**

80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని శ్రీ శ్రీ నగర్ లో గల మార్కండేయ భవన్ లో తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి మరియు మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ దుస్సా సమ్మయ్య గారు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారు కలలు కన్న నవ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుస్సా సమ్మయ్య తో పాటు, సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు,మహేశ్వరపు రమేష్, గౌరవ అధ్యక్షులు గుండ్ల వెంకటేశ్వరరావు, కొరివి బసవయ్య, కార్యదర్శి కుర్రి నరసింహారావు, తాటి సత్యన్నారాయణ, గంగసేటి శ్రీనివాస్,ఏలగందుల నరేందర్, ఎర్రం రత్నాకర్, ఇనగాల వెంకటేశ్వర్లు,గుండారపు వెంకటేశ్వర్లు, ఆమంచి ప్రసాద్, దాసరి స్వామి,ఆమంచి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సీసీఎల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ..

### డాన్స్ విభాగంలో ప్రథమ,ద్వితీయ బహుమతులను గెలుపొందిన గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు.



**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకల్లో గ్రేస్ మిషన్ స్కూల్, మణుగూరు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా డాన్స్ విభాగంలో గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. విజేతలైన విద్యార్థులను SCCL అధికారులు, పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా గ్రేస్ మిషన్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల్లో విద్యతో పాటు దేశభక్తి, సాంస్కృతిక విలువలు మరియు ప్రతిభను పెంపొందించేందుకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపింది. డాన్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడం గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

## అశ్వాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ స్థాపనకు అనుమతి ఇవ్వండి...

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కోరిన మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు.



**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, అశ్వాపురం మండల కేంద్రంలో 14.04.2026 అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహన్ని అన్నీ పార్టీల సహకారంతో మండల కేంద్రంలో పెట్టడం జరిగిందని, అనంతరం నెల రోజులు కూడా గడవకముందే.. అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు జేసీబీ సహాయంతో ఇష్టం వచ్చినట్లు ప్రధాన కూడలి నుండి తరలించి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం కు తరలించి చెత్త కుప్పలో పెట్టడం జరిగిందనీ, అప్పటి నుండి మండలానికి చెందిన దళిత సంఘాల ఆధ్వర్యంలో అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టి... జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులకు అనేక సార్లు వినతిపత్రం అందజేసినా ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవడం లేదని గద్దల నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ సందర్భంలో శనివారం మండల పర్యటనకు విచ్చేసిన వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి ఈ విషయమై వినతిపత్రం అందజేయడం జరిగిందనీ, సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు చెప్పడం జరిగింది. వారు కూడా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతి వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని గద్దల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు జిల్లా కార్యదర్శి కాలవ శాంసన్, గద్దల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు ఘన సత్కారం



**మంగపేట ఆగస్టు15డీడీ9 వార్త**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ములుగు జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి అవార్డులతో ఘనంగా సత్కరించారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ సోమ అఖిల (మెడికల్ ఆఫీసర్) ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై, ములుగు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన లలితారాణి (ల్యాబ్ టెక్నీషియన్) కూడా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై, ఏటూరునాగారం ఐటీడీఏలో నిర్వహించిన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వీరిని ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తమ సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకోవడం పట్ల డాక్టర్ సోమ అఖిల, లలితారాణిలను సహచర ఉద్యోగులు, అధికారులు అభినందించారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకోవడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన తెలుగుదేశం నాయకులు.

**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 15:**



ఈరోజు రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం టిఎన్టియుసి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ఆఫీస్ నందు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగుర వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా టి ఎన్ టి యూ సి, ఆఫీస్ నందు పెగడపల్లి రాజనర్సు మరియు గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ మైదానంలో బెక్కం వీరేందర్ జెండా ఆవిష్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15 నాడు బ్రిటిష్ వారి దగ్గర నుండి మహావీరులు సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, ఎందరో మహానుభావులు చేసిన పోరాట ఫలితంగా మనకు స్వతంత్రం వచ్చిందని ఆ మహాను భావుల అడుగుజాడల్లో యావత్ భారత దేశమంతా కూడా నడవాలని తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గం పక్షాన కోరుకుంటున్నామని అదేవిధంగా నేటికీ 80 సంవత్సరాలు నిండినా కూడా భారతదేశంలో అనేకమైన ఘోరాలు నేరాలు జరుగుతున్నాయని ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని భారతదేశంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర మాజీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింగరేణి కాంగ్రెస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి,నా రెడ్డి స్వరాజ్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి, కూసి నర్మదా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు, మాటేటి లక్ష్మి రాష్ట్ర అధ్యక్షురాలు, చిట్యాల అశ్విని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి,రామగిరి రాజేశ్వరి టౌన్ ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి,టౌన్ ఎస్సీ సెల్ కార్యదర్శి కామెరా రాజబాబు రామగుండం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు,గోగెర్ల రాజబాబు తెలుగుదేశం పార్టీ నాయకుడు, మరియు నాయకులు నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వ్యాల్ల హరీష్ రెడ్డి

**డిడి9వార్త / రామగుండం ఆగష్టు 15:**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో వ్యాల్ల హరీష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ఆటో యూనియన్–2 ఆధ్వర్యంలో, అలాగే ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.అదేవిధంగా జీఎం ఆఫీస్–ఎస్.ఎన్.పీ.సీ పిట్ సెక్రటరీ రోడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. గంగానగర్ మాజీ కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎల్బీనగర్ మాజీ కార్పొరేటర్ అయిత శివ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ జెండా వందన కార్యక్రమాల్లోనూ వ్యాల్ల హరీష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

వివిధ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు ఘనంగా వందనం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేయాలి

**తాడ్వాయి డిడి9 వార్త**

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో ఎన్నడూ లేని విధంగా ఏప్రభుత్వం చేయని విధంగా మన మేడారంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి మహిళలకు ,వితంతువులకు ఫింక్షన్ కార్యక్రమం చేపట్టబోతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటనను విజయవంతం చేయాలని కోరిన తాడ్వాయి మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి , మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ కావున ఈకార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు , జిల్లా , మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు , అనుబంధ సంఘాల నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు , గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు , మాజీ చైర్మన్ లు , డైరెక్టర్లు , ఉపసర్పంచులు , మండల నాయకులు , మహిళా నాయకురాలు , కార్యకర్తలు,అభిమానులు , మహిళలు మండల ప్రజలు , రైతులు , పెన్షన్ దారులు , అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూన్నారు మంకిడి నరసింహ స్వామి తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు



## మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మాంటిస్సోరి స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గ ప్రజలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలందరికీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభ్రాతృత్వాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## విశేష సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసిన సబ్‌కలెక్టర్

**భద్రాచలం , ఆగస్టు 15 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, డీఎఫ్‌వో ఎస్ .ఎన్ .నిషాలు ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి, గోదావరి వరదల సమయంలో విశేష సేవలందించిన ఉద్యోగులు, తహసీల్దార్లు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. వివిధ కళాశాలలు, పాఠశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వివిధ మండలాల తహసీల్దార్లు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు హాజరయ్యారు. విద్యార్థులు, ఉద్యోగులను అభినందిస్తూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు



**డిడి9వార్త / పెద్దపల్లి ఆగష్టు 15:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులుచింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం

**ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత..**

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం.. ఆగస్టు 15 నుంచి 2.50 లక్షల మంది అర్హులకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు.. పెద్దపల్లి జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు – 88,357 మందికి ప్రయోజనం.. రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు.. 1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ – రూ.141.64 కోట్ల సబ్సిడీ.. 5,982 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం – మరో 5,250 ఇండ్లు మంజూరు.. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు – పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.. రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు.. కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు రాక.. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వం తరుపున విశిష్ట అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు..

ముందుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ముఖ్య అతిథి అయిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు కి మొక్కని అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ విజయరమణ రావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించడం జరిగింది. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జిల్లా ప్రజలకు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, పాత్రికేయులకు ప్రభుత్వ విప్ విజయరమణ రావు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సుమారు 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల మంది అర్హులకు కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మరో 4 లక్షల మంది అదనపు లబ్ధిదా రులకు గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మరో 5 లక్షల కుటుంబాలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించేలా పథకాలను విస్తరిస్తున్నామని తెలిపారు.

**సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా:-**

పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదా రులకు నేటి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. చేయూత పింఛన్ల కింద జిల్లాలో 90,540 మందికి రూ.40.70 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14.03 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదా రులకు రూ.500కే అందించామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటి వరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు.

**ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం:-**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మాణాల పురోగతి ఆధారంగా జిల్లాలో ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. రెండో విడతలో పెద్దపల్లి జిల్లాకు మరో 5,250 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 186 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని చెప్పారు.

**రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:-**

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతలో 65,757 రైతు కుటుంబాలకు రూ.13.15 కోట్లు జమ చేశామని తెలిపారు.వ్య వసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. రైతులకు మద్దతు ధరతో పాటు సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025–26లో రూ.845.89 కోట్ల విలువైన 3.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, రబీ సీజన్‌లో రూ.1,057 కోట్ల విలువైన 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 571 ఎకరాల్లో పంట విస్తరించామని, మొదటి సంవత్సరం తోటల ఏర్పాటుకు రూ.86.79 లక్షలు, 2, 3, 4వ సంవత్సరాల నిర్వహణకు 2,173 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటకు రూ.91.27 లక్షలు, తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు.

**విద్యారంగంలో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం:-**

అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక వసతుల కోసం సుమారు రూ.22 కోట్లు, భవిత కేంద్రాల అభివృద్ధికి రూ.66 లక్షలు, కస్తూర్బా విద్యాలయాల అభివృద్ధికి రూ.1.69 కోట్లు, ప్రీ–ప్రైమరీ విద్య బలో పేతానికి రూ.98.60 లక్షలు వినియోగించామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు తెలిపారు. పునాది అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్య సర్వేలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి, నాణ్యమైన బోధన, మెరుగైన అభ్యాస ఫలితాలు, డిజిటల్ విద్యలో పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా నిలుపుతున్నామని చెప్పారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట:-**

పెద్దపల్లి జిల్లాలో బ్యాంకు లింకేజీ ద్వారా 2,013 సంఘాలకు రూ.142.76 కోట్ల రుణాలు, స్త్రీనిధి ద్వారా 1,316 మంది సభ్యులకు రూ.12.80 కోట్ల రుణాలు మంజూరు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల ద్వారా రూ.5.40 కోట్లతో 15 బస్సులు కొనుగోలు చేశామని చెప్పారు. రంగంపల్లి వద్ద ఏర్పాటు చేసిన మహిళా వ్యాపార నైపుణ్య కేంద్రం ద్వారా 703 మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు.

**ఉపాధి హామీ, జల సంరక్షణకు ప్రాధాన్యత:-**

2026–27లో ఉపాధి హామీ పథకం ద్వారా 48,530 కుటుంబాలకు 14.72 లక్షల పనిదినాలు కల్పించి రూ.56.95 కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన వికసిత్ భారత్ గ్రామీణ్ గ్యారెంటీ రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ కింద ఇప్పటివరకు 90,804 పనిదినాలు కల్పించి రూ.2.61 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు తెలంగాణ జలసిరి కింద ఫార్మ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ గుంతలు, ఇంకుడు గుంతలు, ఊటకుంటల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు.

**వైద్య రంగంలో ఆధునిక మౌలిక వసతులు:-**

ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల మేర లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.101.45 కోట్ల అంచనా వ్యయంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరించడం, మంథనిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, గుంజపడుగులో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

**మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట:-**

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడు తోందని తెలిపారు. ప్లాన్ గ్రాంట్ల కింద 21 రహదారి పనులకు రూ.574 కోట్లతో 125 కిలోమీటర్లు, డీఎంఎఫ్‌టీ నిధులతో 19 రహదారి పనులకు రూ.187 కోట్లతో 43.08 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.10 వంతెనల నిర్మాణం, విస్తరణకు రూ.482 కోట్లతో పనులు చేపట్టి 6 పూర్తి చేశామని, 56 రహదారి పనులకు రూ.141 కోట్లతో అభివృద్ధి, మరమ్మతులు చేపట్టి 41 పనులు పూర్తి చేశామని వివరించారు. పెద్దపల్లి–కాల్వ శ్రీరాంపూర్–కూనారం రోడ్డులో రూ.119 కోట్లతో చేపట్టిన ఆర్‌ఓబీ పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు.భవనాల విభాగంలో గోదావరిఖని, పెద్దపల్లి కోర్టు భవనాలకు రూ.104.81 కోట్లు, రామగుండం ఆసుపత్రికి రూ.160 కోట్లతో పనులు చేపట్టామని, ఆసుపత్రి భవనం పూర్తయ్యే దశలో ఉందని చెప్పారు. మంథనిలో ఎన్‌ఏసీ భవనానికి రూ.20 కోట్లు, విశ్రాంతి భవనానికి రూ.4.50 కోట్లు మంజూరు చేసి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. అమృత్ 2.0 కింద రూ.311 కోట్లు, యూఐడీఎఫ్ కింద రూ.201 కోట్లు, డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.88 కోట్లతో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి పథకం ద్వారా 35,065 మంది వీధి వ్యాపారులకు రూ.69.54 కోట్ల రుణాలు అందించామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.4.08 కోట్ల వడ్డీ మాఫీ చేశామని తెలిపారు.

**పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నాలు సాకారం:-**

పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. నాలుగు వరుసలుగా, సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డు పట్టణ ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిం చనుందని చెప్పారు.

**పెద్దపల్లి పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊతం:-**

పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని తెలిపారు. టీ–ఐడియా, టీ–ప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 29 యూనిట్లకు రూ.1.19 కోట్ల సబ్సిడీ అందించామని చెప్పారు. మహిళా పారిశ్రామికవే త్తలను ప్రోత్సహించేందుకు మంథని మండలంలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లగ్ అండ్ ప్లే గార్మెంటింగ్ యూనిట్ల కోసం కేటాయించామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గార్ల కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని, ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఇది కీలకంగా మారనుందని అన్నారు.

**జాతీయ స్థాయి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం:-**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ స్థాయిలో సంగీత నాటక అవార్డు అందుకున్న దురిశెట్టి రామయ్యను ఘనంగా సన్మానించారు. కళారంగంలో ఆయన అందిస్తున్న సేవలను అభినం దించారు. మంథని ప్రాంతంలో వరదల సమయంలో ప్రజలను రక్షించడంలో ధైర్యసా హసాలు ప్రదర్శించిన అంతం శేఖర్, ఆకుల అరవింద్‌లను కూడా ప్రభుత్వ విప్ సన్మానించి అభి నందించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారు చూపిన ధైర్యం, సేవా స్ఫూర్తి ఆదర్శనీయమని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా అభినం దించారు.

**244 మంది ఉద్యోగులకు ప్రశంసలు:-**

జిల్లాలో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన 244 మంది ఉద్యోగులను ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు గారు ప్రశంసించి అభినందించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డీసిపి రాంరెడ్డి, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు.ఆగస్టు 15(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తు న్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం అనేది కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని అన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర



పోషించాలని, విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజల ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతలతో భారతదేశాన్ని మరింత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలందరికీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, శాంతి సౌభ్రాతృత్వాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

- **అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ..దేశభక్తిని చాటిన నేతలు.**

**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**

80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మణుగూరు ప్రధాన రహదారి ప్రక్కనే గల పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో, ఎన్నో ఉద్యమాలు, పోరాటాలతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని,మనందరమూ వారి అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు జై బోలో భారత్ మాతా కీ జై, మేరా భారత్ మహాన్ అంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ గా బయలుదేరి వెళ్ళి అంబేద్కర్ సెంటర్ లో గల భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,"జల్ జంగిల్ జమీన్" అనే నినాదంతో పోరాడిన ఆదివాసీ గిరిజన విప్లవ వీరుడు కొమురం భీమ్ విగ్రహానికి, అలాగే తెలంగాణ



సాంస్కృతిక గుర్తింపుకు, ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ తల్లి విగ్రహానికి 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని,ని రంతరం వారి ఆశయాలను స్మరిస్తూ, ఆ మహా నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం తో కలిసి మెలిసి జీవిస్తూ భరతమాత రుణం తీర్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, అడపా అప్పారావు, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, మహిళా సోదరీమణులు,యువజన నాయకులు,సమితిసింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భద్రాచలం , ఆగస్టు 15 (డిడి 9 వార్త)**

భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర వ్హించారు. ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయ క్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా లభించిందన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను కాపాడటంతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని సూచించారు. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం మరింత పెరిగేలా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది నిబద్ధతతో పనిచే యాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు.



# గంగానగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరణతో పాటు తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 15 (డీడీ9 వార్త):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగానగర్‌లోని తొలి వినాయక మండపం వద్ద, మిలీనియం క్వార్టర్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాల్లో కాలనీ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మక్కాన్ సింగ్ సేవా సమితి, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్ నేతృత్వంలో గంగానగర్‌లో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య హాజరయ్యారు. పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరంలో 51 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు తమ వంతు సహాయాన్ని అందించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రక్తదానం చేసిన 51 మంది రక్తదాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సేవా పురస్కారం అందుకున్న ఏఎస్ఐ పిట్ట కుమారస్వామి

- **స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘన సత్కారం**
- **పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు గుర్తింపు**

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 15 (డీడీ9 వార్త):**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్న రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పిట్ట కుమారస్వామికి సేవా పురస్కారం లభించింది. పెద్దపల్లిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఏఎస్ఐ పిట్ట కుమారస్వామి సేవా పురస్కారాన్ని అందుకున్నారు. పోలీస్ శాఖలో విధులను అంకితభావంతో నిర్వర్తిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో అందించిన సేవలను గుర్తిస్తూ ఆయనకు ఈ పురస్కారం అందజేశారు. ప్రజా భద్రత, పోలీస్ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తూ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ సత్కారం లభించడం పట్ల సహచర పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిట్ట కుమారస్వామిని పలువురు పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, సహచర సిబ్బంది అభినందించారు. మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తన సేవలను గుర్తించి సేవా పురస్కారం అందించడం గర్వంగా ఉందని, భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పిట్ట కుమారస్వామి తెలిపారు.

# ఘనంగా భారతీ విద్యానికేతన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**ఆగస్టు15 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గలభారతీ విద్యానికేతన్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బెజ్జని సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహనీయులు కన్న కలలను నిజం చేయాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు వెంకటాపురం ప్రధాన రహదారుల గుండా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి గీతాలు, వివిధ ప్రదర్శనలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పనుల్లో ఇక ఎలాంటి జాప్యాన్ని సహించేది లేదు..

- **ఆగస్టు నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకు నీరు అందిస్తాం.. మంత్రి తుమ్మల.**
- **అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువు లోపల పనులు పూర్తి చేయాలని ఆదేశాలు.**

**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం లోని మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి ఆగస్టు నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనుల్లో ఇక ఎలాంటి జాప్యాన్ని సహించేది లేదని, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, బిజీకొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్–1ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. అనంతరం పంప్‌ను ప్రారంభించి గోదావరి జలాలను దిగువకు విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి మూడు లక్షల ఎకరాలకు నీరు సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు అనుకున్న విధంగా పూర్తయితే వచ్చే ఏడాది జూన్ నాటికి సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా కొత్తగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గోదావరిలో నీటి ప్రవాహం ఉన్న సమయంలో నీటిని ఎత్తిపోసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, పైప్‌లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

**రైతులకు న్యాయమైన నష్టపరిహారం**

ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులకు

న్యాయమైన నష్టపరిహారం చెల్లించే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. గతంలో కంటే మెరుగైన పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

పైప్‌లైన్ ఏర్పాటు చేసిన భూముల్లో పనులు పూర్తయిన అనంతరం భూములను తిరిగి పూడ్చి ఇస్తామని, రైతులు మళ్లీ ఆ భూముల్లో వ్యవసాయం చేసుకోవచ్చని చెప్పారు. రైతులు ప్రాజెక్టు పనులకు సహకరించాలని కోరారు.

**రాజకీయాలకు నీటికి సంబంధం లేదు**

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాజకీయాలకు తావు ఉండకూడదని మంత్రి తుమ్మల అన్నారు. కొంతమంది రైతుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు పనులు నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. రైతులను ప్రేరేపించి రాజకీయంగా ప్రాజెక్టు పనులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని, అవసరమైతే పోలీసుల సహకారంతో పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**మారేళ్లపాడు పనులపై మంత్రి ఆగ్రహం**

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. గతంలో ఆగస్టు 15 నాటికి సాగునీరు అందించేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తికాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతి, భూసేకరణ, పైప్‌లైన్ నిర్మాణం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుత్తేదారులు పనులను వేగవంతం చేయాలని, ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మారేళ్లపాడు ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి న్యాయమైన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. “ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరెన్ని రాజకీయాలు చేసినా ఆగస్టు నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకానికి స్విచ్ ఆన్ చేస్తాం. రైతులకు సాగునీరు అందిస్తాం” అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ...

**శ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ....**

**అశ్వరావుపేట:ఆగస్టు 15(డిడి9 వార్త)**





దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే మనం ఈరోజు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

**MLA క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారి త్యాగాల వల్లే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నాం. దేశం పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉండాలి. మన పిల్లలకు స్వాతంత్ర్య పోరాట చరిత్రను తెలియజేసి, దేశభక్తి భావాలను పెంపొందించాలి. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తాను” అని అన్నారు.

**మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులు**

అనంతరం ఉదయం 8:30 గంటలకు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి మహాత్మా గాంధీకి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... “అహింస, సత్యం అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ గారి పాత్ర చిరస్మరణీయం. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి తరానికి కూడా ఆదర్శం. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సోదరభావంతో కలిసి ముందుకు సాగాలి” అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.

**మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు**

ఉదయం 9 గంటలకు అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “అశ్వారావుపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలకు పరిష్కారం చూపడం మన బాధ్యత. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందించేందుకు కృషి చేస్తాం” అని తెలిపారు.

**భగత్ సింగ్ విగ్రహావిష్కరణ**

ఉదయం 9:30 గంటలకు భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “భగత్ సింగ్ వంటి మహనీయులు చిన్న వయసులోనే దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదు. యువత భగత్ సింగ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. యువతలో దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యత మరింత పెరగాలి” అని పిలుపునిచ్చారు.

**మీడియా క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ**

అనంతరం ఉదయం 10 గంటలకు మీడియా క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకం. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో మీడియా చేస్తున్న కృషి అభినందనీయం. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా సహకారం ఎంతో అవసరం. ప్రజల గొంతుకగా మీడియా మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి” అని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉదయం 10:30 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ★ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , మరియు మున్సిపాలిటీ ★చైర్మన్ జూపల్లి శశికళ మరియు రమేష్ బాబు ★, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “డా. బి.ఆర్. అంబేద్కర్ గారు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే నిజమైన అభివృద్ధి. అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా, ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేలా ప్రజాప్రతినిధిగా నా వంతు కృషి చేస్తాను” అని ఎమ్మెల్యే తెలిపారు.

**ప్రజలతో కలిసి స్వాతంత్ర్య వేడుకలు**

ఈ కార్యక్రమాల్లో అశ్వారావుపేట మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి శశికళ , వైస్ చైర్మన్ శ్రీ జూపల్లి రమేష్ బాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ... “అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలే నా బలం. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి, యువతకు మంచి అవకాశాలు లభించాలి, రైతులు సంతోషంగా ఉండాలి. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. ప్రజలతో కలిసి అశ్వారావుపేటను మరింత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను” అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ... దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం మనమంతా కలిసి ముందుకు సాగుదాం. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, యువతీ యువకులు, విద్యార్థులు,పత్రికా విలేకరులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# కొమ్ముగుడెం లొ ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **భారతదేశ స్వాతంత్ర్యం పోరాటం లో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలను స్మరిస్తూ జాతీయ జెండా ఎగురవేసారు ***
- **భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనుల ఆశాయలను సాదిద్దం*బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం...**

**అశ్వారావుపేట:ఆగస్టు15(డిడి 9 వార్త)**



దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయం లో జరిగిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లో విశిష్ట అతిథి గా హాజరు అయిన జిల్లా భారస నాయకులు సోయం వీరభద్రం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కొమ్ముగుడెం గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయం లో స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోయం సత్యవతి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేసారు. విశిష్ట అతిథి గా బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం భారత స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు, దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికులు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. విశిష్ట అతిథిగా ప్రసంగించిన భారస నాయకులు సోయం వీరభద్రం, మాట్లాడుతూ, సుమారు 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనలో భారతదేశం బానిసత్వాన్ని అనుభవించిందని, లక్షలాది మంది త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు.భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్,చంద్రశేఖర్ ఆజాద్,సర్దార్ వల్లభాయ్ పటేల్,అంబేద్కర్ అల్లూరి సీతారామరాజు, కొమురం భీం వంటి మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం, ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరచిపోకూడదని, స్వాతంత్ర్య విలువలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని సోయం వీరభద్రం పేర్కొన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితమే మన స్వేచ్ఛ అని అన్నారు భారతదేశం కి స్వాతంత్ర్యం సులభంగా లభించలేదని, వలస పాలకులు 1857 సిపాయిల తిరుగుబాటు నుంచి 1947 వరకు అనేక పోరాటాలు, జైలు శిక్షలు, లాఠీ దెబ్బలు, ఉరికంబాలు, ప్రాణత్యాగాల అనంతరం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.నేటి యువతరం స్వేచ్ఛగా జీవిస్తూ, విద్యను అభ్యసిస్తూ, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగలుగుతున్నదంటే అందుకు నాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలే కారణమని సోయం వీరభద్రం పేర్కొన్నారు.సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వారి కుటుంబాలకు సమాజం అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను,వార్డు సభ్యులు బుద్దుల కృష్ణ ,సోయం కృష్ణవేణి,మెరీ,వాడే విజయకుమారి,పుష్ప,సోయం ఎర్రయ్య,నరసింహ రావు,వెంకన్నబాబు సత్యనారాయణ,నరసింహ రావు,గోపి చెపా బాబురావు,పద్దం నరసింహ రావు,విజయలక్ష్మి,గ్రామ పంచాయతీ కార్యదర్శి వివిధ విభాగాలు ఉద్యోగులు యూత్ సభ్యులు, గ్రామస్థులకు,విద్యార్థులు ,మహిళ సోధరిమనులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు..

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**

**మణుగూరు.ఆగస్టు 15 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత మరింత పెరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత ఆధునికీకరించి, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ సౌకర్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు,కోరం కనకయ్య, కూనంనేని సాంబశివరావు,



జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్, కొత్తగూడెం మేయర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజును ఆదర్శంగా మార్చుకున్న దంపతులు..

- **అనాథలు, వృద్ధుల మధ్య వేడుకలు**
- **రూ. 7 వేల విలువైన నిత్యావసరాలు అనాధ పిల్లలకు, వృద్ధాశ్రమానికి 10 సిమెంట్ బస్తాల వితరణ**
- **సమాజానికి స్ఫూర్తిదాయకం వనమా దంపతులు ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి**

**భద్రాచలం, ఆగస్టు 15 (డిడి9 వార్త)**



నేటి సమాజంలో పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు అనగానే హోటళ్లు, రెస్టారెంట్లలో విందులంటూ వేలాది రూపాయలు వృథా చేస్తుంటారు. కానీ, ఇందుకు భిన్నంగా భద్రాచలం పట్టణానికి చెందిన ఓ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని అనాథ పిల్లలు మరియు వృద్ధుల మధ్య జరుపుకుని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, శ్రీ సాయిరామ్ హార్డ్‌వేర్ & పెయింట్స్ అధినేత వనమా నవీన్ కుమార్ – నాగలక్ష్మి దంపతులు తమ 12వ పెళ్లిరోజును పురస్కరించుకుని భద్రాచలంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ఉన్న కారుణ్య అనాథ ఆశ్రమంలోని పిల్లలకు సుమారు 7 వేల రూపాయల విలువగల నిత్యావసర వస్తువులను అందజేశారు. అలాగే, సరోజిని వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి 10 సిమెంట్ బస్తాలను వితరణగా ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వనమా నవీన్ కుమార్ మాట్లాడుతూ.. "మా పెళ్లి రోజు వేడుకలను అనాథ పిల్లలు, వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చింది. మాకు చేతనైన సహాయాన్ని వారికి అందించడంలో దక్కిన సంతృప్తి మరువలేనిది" అని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ.. నవీన్ కుమార్ – నాగలక్ష్మి దంపతులు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేద అనాథల కోసం కేటాయించడం అభినందనీయమన్నారు. సమాజంలో ఇలాంటి సేవాగుణం కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారని కొనియాడారు. అంతేకాకుండా, ఆపదలో ఉన్నవారికి ఎవరైనా రక్తం కావాలని అడిగితే క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించి రక్తదానం చేసే మంచి మనసు నవీన్ కుమార్‌ది అని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, వివాహ వేడుకలను కేవలం విందులకే పరిమితం చేసుకోకుండా, తోటివారికి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దంపతులు వనమా నవీన్ కుమార్, నాగలక్ష్మి, వారి కుమారులు శరణ్ సాయి, సృజన్ సాయి, కుటుంబ సభ్యులు వనమా రామారావు, ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి, ఆశ్రమ నిర్వాహకులు పీర్ల నాగేంద్ర బాబు, పడిదెల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాగు భూముల హక్కుల కోసం నిరవధిక సమ్మెకు మద్దతు

**తెలిపిన తాటి వెంకటేశ్వర్లు ...**

**అశ్వారావుపేట: ఆగస్టు15 (డిడి 9 వార్త)**



గిరిజన సాగు భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తరతరాలుగా సాగు చేసుకుంటున్న రెవెన్యూ భూములకు పట్టా హక్కు పత్రాలు, పట్టా పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. సర్వే నంబర్లు 33, 37, 38, 122లోని భూములపై పలుమార్లు జాయింట్ సర్వే నిర్వహించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆనాదిగా సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పట్టాలు రాకుండా ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ శాఖకు తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అనేకసార్లు కలిసి విజ్ఞప్తి చేశానని, దాని ఫలితంగా కొంతమంది గిరిజన రైతులకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరయ్యాయని గుర్తుచేశారు. ముందస్తు ఎన్నికల కారణంగా తన పదవీకాలం ఆరు నెలల ముందే ముగిసిందని, అనంతరం వచ్చిన ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కూడా కొంతమేర పట్టా పాస్ పుస్తకాలు అందజేశారని తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. “మీ భూములకు హక్కు పత్రాలు అందే వరకు మీ తరఫున పోరాటం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను” అని రైతులకు హామీ ఇచ్చారు. వేదాంతపురం పరిధిలో సుమారు 426 ఎకరాల భూమిని సాగు చేస్తున్న 150 మంది రైతులకు తక్షణమే పట్టా హక్కు పత్రాలు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గిరిజన రైతుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయుకులు కాసాని చంద్రమోహన్, మాజీ జడ్పీటిసి అంకత మల్లికార్జున రావు, గొడవర్తి వెంకటేశ్వర్లు, మండల పట్టణ మాజీ అధ్యక్షులు సత్య వరపు సంపూర్ణ, డాక్టర్ భూక్యా ప్రసాద్, జక్కుల రాంబాబు,మోటూరి మోహన్,SK ఆసిఫ్, SK రఫీ,శెట్టిపల్లి రఘురాం, ఆరెపల్లి గోవింద్, బొర్రా వెంకన్న, పండు గణేష్, ఆరెపల్లి రాంబాబు, తగరం జగన్నాథం,పాలవలస జీవన్ రావు, జై అప్పారావు, కూనసోత్ నవీన్ నాయుక్, సాధు జోస్నాబాయి, రహీమ్ మునిషా,బుక్కురి బుచ్చి బాబు,నార్లపాటి బాబురావు,గంధం ఆనంద్, నార్లపాటి చిన్న అబ్బాయి, బాలి కిరణ్, సోమాని రాజా రమేష్, గాడిచర్ల శివ, రాయుల భారత్, విష్ణు, గంగాధర్, తగరం హరి, రాంబాబు,బజరయ్య, బోడపాటి ప్రసాదు, అఖిల్, ఆకాష్,బలరాం ( టైలర్ )మూతయ్య, నాగరాజు, హాసిన్, గాంధీ,ప్రవీణ్, ఆదినారాయణ,లక్షణ్, రాఘవ మరియు యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అభివృద్ధితో అశ్వారావుపేటను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుదాం - ఎమ్మెల్యే జారే..

**అశ్వారావుపేట:ఆగస్టు15(డిడి 9వార్త)**





అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆది నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు సాధించిన ప్రగతిపై ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని అందించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అలాగే లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఉచిత కుట్టు మిషన్లు, వికలాంగుల రవాణా సౌకర్యార్థం ఎలక్ట్రికల్ త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, నియోజకవర్గ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే మన ప్రభుత్వ ధ్యేయమన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో వాడ వాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**భద్రాచలం, ఆగస్టు 15 (డిడి9 వార్త)**

భద్రాచలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయస్థానంలో న్యాయాధికారి శివనాయక్, దేవస్థానం ఈవో కార్యాలయంలో ఈవో కె.దామోదర్‌రావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ అరుణ్‌కుమార్, ఆర్టీవో కార్యాలయంలో ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్యలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే రిటైర్డ్ పెన్షర్స్ కార్యాలయంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, మారుతి కళాశాలలో డాక్టర్ ఎస్ఎల్ కాంతారావుతో పాటు పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి.

## జనగామ గడ్డ.. ఉద్యమాల పురిటిగడ్డ

**అమరుల త్యాగాలను మరువొద్దు: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ, ఆగస్టు 15 (డీడీ 9 వార్త): బ్యూరో**



జనగామ బీఆర్ఎస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి మహనీయుల త్యాగాలతో జనగామకు ప్రత్యేక ఉద్యమ చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులతో జనగామ ప్రాంతానికి ప్రయోజనం కలిగిందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులను సమర్థంగా వినియోగించి రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని పల్లా అన్నారు.

## అగ్నికి ఆహుతైన ఇల్లు.. ఆపన్నహస్తం అందించిన దాతలు..

**ఆగస్టు15.డిడి9 వార్త వెంకటాపురం.**

వాజేడు మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ చెన్నం రాజు ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమై, కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. విషయం తెలుసుకున్న శ్రీలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు వినోద్, అనంతుల సంతోష్, మహమ్మద్ వలీ హైదర్ ఖాన్ శనివారం చెన్నం రాజును పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మహమ్మద్ వలీ హైదర్ ఖాన్ మాట్లాడుతూ.. కష్టకాలంలో చెన్నం రాజు కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, తమ వంతు సాయంగా రూ.10 వేల అందించామని తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు, సేవా సంస్థలు తమకు తోచిన విధంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతుల సంతోష్, చంద్రకళ ఫోటో స్టూడియోస్ సదాశివ ప్రసాద్, సంగీత ఫోటో స్టూడియో సాంబ, లోడిగ రాము తదితరులు పాల్గొన్నారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు.



**బోనకల్,ఆగస్టు 15,(డీడీ 9 వార్త):**

స్థానిక షైన్ హై స్కూల్ లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్ త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులు వివిధ వేషాధారణాలతో అందరిని ఆకట్టుకున్నారు ..పాఠశాల కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ కుల, మత బేధం లేకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని అన్నారు... డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని దేశానికి గర్వ కారణం గా నిలవాలి అన్నారు.. పాఠశాల ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత మాట్లాడుతూ భారతదేశం గొప్పది అని, విద్యార్థులందరు చక్కగా చదువుకుని నైతిక విలువలు పాటిస్తూ దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేటర్ వేలాద్రి, ఉపాధ్యాయ బృందం, భోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు...

## ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న లోనే అంజమ్మ



**జనగామ, ఆగస్టు 15 (డీడీ 9 వార్త)బ్యూరో**

గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనలో విశేష కృషి చేసినందుకు రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామ సర్పంచ్ లోనే అంజమ్మకు జనగామ జిల్లా స్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ ఝా మరియు ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు, పచ్చదనం పెంపు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు లోనే అంజమ్మకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోనే అంజమ్మ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం, అధికారుల మద్దతుతోనే ఈ అవార్డు సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ, లోనే అంజమ్మకు వచ్చిన ఈ పురస్కారం కన్నాయపల్లి గ్రామానికి గౌరవకారణమని, ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 15(డీడీ9 వార్త) :**



భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయంతో పాటు క్యాంప్ ఆఫీస్ ఆవరణలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. డి.ఐ.జి బాసర జోన్-2 క్యాంప్ కార్యాలయంలో అదనపు కమిషనర్ (అడ్మిన్) శుభం ప్రకాష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ ఏసీపీ శ్రీరాములు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వేడుకలకు విచ్చేసిన పాఠశాల విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారికి పుస్తకాలు, పెన్నులను అందజేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో వివిధ విభాగాల పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

### సాలూర, ఎడపల్లి , రెంజల్, బోధన్ మండలాల్లో ఘనంగా స్వాతంత్ర్యవేడుకలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 15(డీడీ9 వార్త) :**

బోధన్ డివిజన్ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. డివిజన్ కేంద్రమైన బోధన్‌తో పాటు సాలూర, ఎడపల్లి, రెంజల్ మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల ఆవరణల్లో జాతీయ జెండా సగర్వంగా రెపరెపలాడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మువ్వన్నెల జెండాకు భక్తిశ్రద్ధలతో వందనం సమర్పించారు. బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ విజయకుమారి, కోర్టు ఆవరణలో ఐదవ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వరుధిని, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సాలూర, ఎడపల్లి, రెంజల్ మండల కేంద్రాలతో పాటు గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.

# దేశ స్వాతంత్ర్యంలో అమరుల త్యాగాలు చిరస్మరణీయం

- నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుండాల, ఆగస్టు 15, (డి డి 9 వార్త)**

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని నవచైతన్య యువజన సంఘం నాయకులు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నవచైతన్య యువజన సంఘం కార్యదర్శి మండలోజు వినయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంకుశ బ్రిటిష్ దోపిడీ పాలనకు వ్యతిరేకంగా "స్వరాజ్యం మా జన్మహక్కు" అంటూ అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన మన్యం తిరుగుబాటు వంటి పోరాటాలు భారత స్వాతంత్ర్య సాధనలో కీలక ఘట్టాలని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గుండాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, యువజన నాయకులు కోడూరి ప్రణయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు బత్తిని వినయ్ కుమార్ మాట్లాడుతూ.. నాడు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో యువత కీలక పాత్ర పోషించిందని, అయితే నేడు కొంతమంది యువత చెడు వ్యసనాలకు బానిసలవడం ఆందోళనకరమని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బాలస్వామి, చారి, రఘు, సురేష్, గ్రామ పెద్దలు, యువత ప్రతినిధులు బొబ్బిలి సమ్మయ్య, ఇల్లందుల అప్పారావు, గంగాధరి రవీందర్, ఇల్లందుల నరసింహులు, కోడూరి జగన్, కొనతం నాగార్జున, వేమూరి అనిల్, రాజేష్, సుధాకర్, శివ, షాహిద్, సంతోష్, సతీష్, రోషన్, ఓదెన్న, రవి వర్మ, ఆరిఫ్, షారోజ్, రాంబాబు, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ బహుముఖ కృషి

- విద్య, వైద్యం, ఉపాధి, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం
- 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం , ఆగస్టు 15 (డిడి9 వార్త)**





భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గాంధీజీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి త్యాగధనుల స్ఫూర్తితో గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సాగు, తాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఐటీడీఏ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గిరిజన సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఉత్తమ ఐటీడీఏగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక విద్యా క్యాలెండర్లు, కెరీర్ గైడెన్స్, వాట్ నెక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పీవో తెలిపారు. టీఎల్ఎం ప్రదర్శనల ద్వారా సృజనాత్మక బోధనకు ప్రోత్సాహం అందిస్తున్నామని, ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల్లో గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని చెప్పారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు ప్రత్యేక శిక్షణతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం గిరిజన యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో మెడికల్ కిట్లు, 24 గంటల ఎఎన్ ఎం సేవలు అందుబాటులో ఉంచామని, తెలుగు భాషతో పాటు కోయ భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేస్తూ నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాహుల్ తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్ లు, మొబైల్ మెడికల్ టీమ్ ల ద్వారా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబనకు భద్రగిరి మార్ట్ ద్వారా సహజ ఉత్పత్తుల విక్రయానికి అవకాశం కల్పిస్తున్నామని, యువతకు టైలరింగ్, ఫోటోగ్రఫీ, డ్రైవింగ్, తేనెటీగల పెంపకం, బ్యూటీ థెరపిస్ట్, మేకలు-గొర్రెల పెంపకం వంటి వివిధ నైపుణ్య శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని ఇప్పటివరకు సుమారు 2.50 లక్షల మంది సందర్శించారని, మ్యూజియానికి ఉత్తమ అవార్డు లభించడంతో పాటు ఆధునీకీకరణకు రూ.కోటి మంజూరైనట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, ఇంజనీరింగ్, విద్యుత్ రంగాల్లో గిరిజనులకు విస్తృత ప్రయోజనాలు కల్పిస్తున్నామని పీఓ తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా పథకాల ద్వారా 1,51,235 మంది గిరిజన రైతులకు రూ.12.97 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. 1,967 మంది రైతులు 6,163 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. ఏజెన్సీలోని 1,071 చెరువుల్లో 113 మత్స్య సహకార సంఘాల ద్వారా 3,672 మంది గిరిజన మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నారని, ప్రమాద బీమా కింద మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందుతున్నట్లు తెలిపారు. కొండరెడ్డి కుటుంబాల సమగ్ర సర్వే, నూతన పాఠశాల భవనాలు, డిజిటల్ తరగతులు, సోలార్ సాగునీటి సదుపాయాలు, అటవీ సంరక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు: ఐటీడీఏ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజన కుటుంబాలు, విద్యార్థులకు విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీఓ బి. రాహుల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు. కార్యాలయాలకు వచ్చే గిరిజనులను మర్యాదపూర్వకంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. ఐటీడీఏ చాయాచిత్ర ప్రదర్శనలను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ డీసీ ఆనంద్ కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఆర్ సీవో అరుణకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు. ముగ్గురు ప్రతిభావంతులకు మొత్తం రూ.1.10 లక్షల ఆర్థిక సహాయం

గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ముగ్గురు ప్రతిభావంతులకు మొత్తం రూ.1.10 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఉత్తరాఖండ్ లోని బగిని హిమానీనదం వద్ద 6,100 మీటర్ల ఎత్తైన మౌంట్ గరుడ్ డోమ్ పర్వతారోహణకు సిద్ధమవుతున్న బర్మావత్ మోతీకుమార్ కు రూ.50 వేలు, తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ లో సీటు సాధించిన ఉసం గ్రీష్మకు రూ.30 వేలు, ఎన్ ఐటీ జంషెడ్ పూర్ లో ఎంఎస్సీ కెమిస్ట్రీలో సీటు పొందిన పూనెం రాకేష్ కు రూ.30 వేలు అందించారు. అలాగే ఐటీడీఏ స్థాయి క్విజ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన ఏజీహెచ్ ఎస్ రొంపేడు పాఠశాలకు రూ.30 వేలు, రెండో స్థానంలో నిలిచిన ఏహెచ్ ఎస్ సర్వారం బాలుర పాఠశాలకు రూ.20 వేల నగదు బహుమతి అందించారు. గిరిజన యువత జాతీయ స్థాయిలో మరింత రాణించేలా ఐటీడీఏ తరఫున అవసరమైన ప్రోత్సాహం కొనసాగుతుందని పీవో బి. రాహుల్ తెలిపారు.

# గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుదలకు ప్రభుత్వ ప్రాధాన్యత

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- రవాణా మెరుగుదలతో అభివృద్ధికి ఊతం
- బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్లతో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన





**బోనకల్,ఆగస్టు 15,(డీడీ 9 వార్త):**

గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) మరియు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు.రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు , పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు,స్థానిక సర్పంచులు,పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు,ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్

- నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ.
- కోచింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
- కోచింగ్ అర్హత పరీక్ష ఆగస్టు 20న డీటీసీ, ఆదిలాబాద్ లో.
- అర్హులైన అభ్యర్థులకు ఈనెల 24 నుండి ఉచిత కోచింగ్ ప్రారంభం.
- పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీసు శాఖ ఉద్యోగ నియామకాల్లో ఎస్సై, కానిస్టేబుల్ తదితర పోస్టులకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఆదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రాథమిక రాత పరీక్షకు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఉచిత కోచింగ్‌లో పాల్గొనాలనుకునే అభ్యర్థులు పోస్టర్‌లోని క్యూఆర్ కోడ్ ద్వారా, లేదా లింక్, పైనా ఇచ్చిన లింక్ ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 20న ఉదయం 11 గంటలకి డీటీసీ, ఆదిలాబాద్ (జిల్లా జైలు పక్కన) కోచింగ్ అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి, స్థానిక ఆదిలాబాద్ డిటిసి (డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్) లో ఈనెల 24వ తారీఖు నుండి నిష్ణాతులైన ప్రైవేటు అధ్యాపకులచే కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు కావలసిన అన్ని అంశాలలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. శిక్షణతో పాటు అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్, నిపుణులచే మార్గదర్శకత్వం, రాత పరీక్షకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

**నోటిఫికేషన్ లోని ముఖ్యమైన ఖాళీలు**

**బాసర జోన్ పరిధిలో ఎస్సై పోస్టులు:**

సివిల్ – 29, ఏఆర్ – 2, ఫైర్ – 5, టీజీఎస్పీ – 1, డిప్యూటీ జైలర్ (పురుషులు) – 1.

**ఆదిలాబాద్ జిల్లా పరిధిలో కానిస్టేబుల్ పోస్టులు:**

సివిల్ కానిస్టేబుల్స్ – 130, ఏఆర్ కానిస్టేబుల్స్ – 56, ఫైర్ కానిస్టేబుల్స్ – 12, జైల్ వార్డెన్ (పురుషులు) – 4. రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ పోస్టులను కూడా నోటిఫికేషన్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతీ యువకులు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. క్రమశిక్షణతో చదువుతూ, పట్టుదలతో శిక్షణను కొనసాగిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ముఖ్యంగా ఈ కోచింగ్ నందు శిక్షణ తీసుకొని ప్రాథమిక పరీక్ష లో ఉత్తీర్ణత పొంది, మెయిన్స్ కి అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయంతో కూడిన శిక్షణ సైతం అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి. మౌనిక ఐపీఎస్, బి. సురేందర్ రావు, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్న ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

- స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు .
- ప్రైవేటు పాఠశాలకు దీటుగా పొన్న ప్రభుత్వ పాఠశాల.

**పొన్న 15 ఆగస్టు (డీడీ9 వార్త న్యూస్ ):**

సిరికొండ మండలం పొన్న గ్రామములో ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను అంగరంగ వైభవంగా జరిపారు. విద్యార్థులు అంబేద్కర్ మరియు ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో గ్రామస్తులను ఆకట్టుకున్నారు. గ్రామంలోని అన్ని వీధులలో ర్యాలీ నిర్వహిస్తు త్రివర్ణ పతాకం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారు. 19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా ముఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి ప్రాబావం తగ్గుతూ వచ్చింది. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి దానిలో సిపాయిలు, రాజులు ఓడిపోయాక 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి అయ్యాక దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చింది. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలోనూ, భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న



అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చింది అని ఎందరో మహానీయుల ప్రాణ త్యాగాల వల్ల మనకు స్వాతంత్రం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కైలాష్,రమేష్ విద్యార్థులు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి
- ఆకట్టుకున్న పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 15(డీడీ9 వార్త) :**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో చేసిన ఏర్పాట్ల మధ్య ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 79 ఏళ్లు పూర్తయిన శుభవేళ స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సాధించి పెడితే, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో పేదరికం, అసమానతలపై పోరాటానికి పునాదులు పడ్డాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో నిజామాబాద్ జిల్లా ముందంజలో ఉందాని తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 2.75 లక్షల మంది రైతులకు రైతు



భరోసా కింద 316.21 కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, 786 మంది మరణించిన రైతుల కుటుంబాలకు రైతు బీమా కింద 39.30 కోట్ల పరిహారం అందించామన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలోని ఉచిత సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా జరుగుతోందని, మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లతో 2.47 లక్షల కంటే ఎక్కువ మంది లబ్దిదారులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గత రబీ సీజన్‌లో 1,772 కోట్లకు పైగా విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సన్న వడ్ల బోనస్ కింద 97 వేల మందికి పైగా రైతులకు 299.71 కోట్ల రూపాయలు చెల్లించామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి విడతలో మంజూరైన 16,924 ఇండ్లలో ఇప్పటికే 9,624 ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఆర్టీసీ మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 9.86 కోట్ల మంది మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం అందగా, వారి నిధులు 421.51 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని చెప్పారు. గృహజ్యోతి కింద 2.72 లక్షల కంటే ఎక్కువ కుటుంబాలు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సదుపాయం పొందుతున్నాయని వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, స్త్రీనిధి రుణాల మంజూరు మరియు రికవరీలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు దక్కించుకుందని సుదర్శన్ రెడ్డి కొనియాడారు. విద్యా, వైద్య రంగాలలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధిస్తోందని, పదవ తరగతి ఫలితాల్లో 94.24 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. రూ.800 కోట్లతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున నాలుగు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. అలాగే తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్, ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాయని చెప్పారు.ప్రసంగం అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ స్టాళ్లను, శకటాల ప్రదర్శనను ముఖ్య అతిథి సందర్శించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, పోలీసులకు ప్రశంసాపత్రాలు, పతకాలను అందజేశారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక నృత్య రూపకాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్. భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌట్‌పల్లిలో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**నిజామాబాద్ ఆగస్ట్ 15 ( డీడీ 9 వార్త ):**

కమ్మర్ పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం 'జన గణ మన' గీతాన్ని ఆలపించారు. విద్యార్థుల దేశభక్తి ఆలాపన గ్రామంలో మిన్నంటింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఆంధ్రయ్య మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ మహబూబ్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాగార్జున మిల్క్ డెయిరి ప్రాంతీయ విక్రయాల అధికారి సుమన్ నేత మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత మరియు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. చదువుతో పాటు విద్యార్థులు ఇలాంటి జాతీయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 'నాగార్జున మిల్క్ డెయిరి' యాజమాన్యం తరఫున విద్యార్థులందరికీ మిఠాయి డబ్బాలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ ఆగస్టు 15 (డీడీ 9 వార్త)బ్యూరో**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే రాజ్యాంగ స్ఫూర్తి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ఐక్యతకు, సమగ్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని అన్నారు. దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,జనగామ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**జనగామ ఆగస్టు 15 (డీడీ 9 వార్త)బ్యూరో**



పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర వేడుకలు



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )**

నిర్మల్ పట్టణంలోని హాస్పిటాలిటీ శిక్షణ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రణయ్, స్వామి, హేమంత్, వర్టిస్ బృందం సభ్యులతో పాటు సీనియర్ న్యాయవాది ఫణీంద్ర రావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి ప్రణయ్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆ తర్వాత ప్రార్థన, జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న పలువురు విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSDC) సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నేటి యువత నైపుణ్యాలను మెరుగుపరుచుకుని తమ భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలని సూచించారు. లభించిన అవకాశాలను వినియోగించుకుని సొంత కాళ్లపై నిలబడాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సెంటర్ ఇన్–ఛార్జ్ తారక్, శిక్షకులు రమ్య, సాయి కిరణ్, రాజు, కమ్యూనిటీ నిర్వాహకులు అశోక్, పసుల రమేష్‌లతో పాటు సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ సిబ్బందికి 'సేవా పతకాలు' ప్రదానం

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 15(డీడీ9 వార్త) :**



నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'సేవా పతకాలు' అందజేశారు. శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య చేతుల మీదుగా ఈ పతకాలను బహూకరించారు. విధి నిర్వహణలో విశేష ప్రతిభ, నిబద్ధత కనబరిచిన 13 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ఈ పురస్కారాలు లభించాయి. సి.ఎస్.బి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రెడ్డి, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ కె. రాజేందర్, ఏఆర్ హెచ్‌క్యూ ఏఆర్ఎస్ఐ వై. సంజీవ్‌లు పతకాలు అందుకున్నారు. అలాగే ముప్కాల్ సీహెచ్ 1531 బి. చంద్రశేఖర్, ఏఆర్ హెచ్‌క్యూ ఏఆర్ హెచ్‌సీ 1601 ఆర్. చంద్రశేఖర్, ఏఆర్ హెచ్‌క్యూ ఏఆర్ హెచ్‌సీ 932 మహమ్మద్ అబ్దుల్ సలీం, ట్రాఫిక్ పిఎస్ హెచ్‌సీ 875 ఏ. సాయిలు, బోధన్ టౌన్ పిఎస్ హెచ్‌సీ 2863 టీ.వీ.గంగా మోహన్‌లు సేవా పతకాలను స్వీకరించారు. వీరితో పాటు ఆర్మూర్ పిఎస్ పిసి 1819 ఆర్. కనకయ్య, ఏఆర్ హెచ్‌క్యూ ఏఆర్ పిసి 917 ఎం. మంగోత్య, టౌన్–3 పిఎస్ పిసి 265 బి. శివకుమార్ గౌడ్, స్పెషల్ బ్రాంచ్ పిసి 2113 ఎన్. కృష్ణ మరియు సిసిఎస్ పిఎస్ మహిళా పిసి 1978 కునాల స్వప్నలు ఈ పురస్కారాలను అందుకున్న వారిలో ఉన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ, ప్రజలకు మెరుగైన సేవలందించడంలోనూ ప్రతిభ చూపిన సిబ్బందిని ఈ సందర్భంగా అధికారులు అభినందించారు.

The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518